క్లుప్తంగా

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ములుగు రూరల్: విద్యుత్ లైన్ మరమ్మతులో భాగంగా ములుగు మండలంలోని పత్తిపల్లి, కాశిందేవిపేట సబ్ స్టేషన్ల పరిధిలో ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నేడు(శుక్రవారం) విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎన్పీడీసీఎల్ ఏఈ సాయి కృష్ణ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

మండల కమిటీ ఎన్నిక



భిక్షపతి, అధ్యక్షుడు

వెంకటాపురం(ఎం): తెలంగాణ గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల జేఏసీ మండల కమిటీ ఎన్నిక గురువారం మండల కేంద్రంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా మెట్టు భిక్షపతి, ఉపాధ్యక్షుడిగా గుత్తికొండ రవి, ప్రధాన కార్యదర్శిగా పాలకుర్తి సురేష్‌లతోపాటు ఇతర సభ్యులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో శేఖర్, రాజయ్య, రాజు, రాజయ్య, ఒదేలు, రవీందర్, వాగ్య, కవిత, శ్రీలత పాల్గొన్నారు.

కుక్కలకు టీకాలు



ములుగు రూరల్: మండలంలోని మల్లంపల్లిలో జూనోసిస్ దినోత్సవాన్ని పురస్కరించుకొని కుక్కలను యాంటీ రేబిస్ టీకాలు వేశారు. ఈ సందర్భంగా పశువైద్య అధికారి వినయ్ భాస్కర్ మాట్లాడుతూ.. పెంపుడు కుక్కలకు టీకాలు వేయించాలని సూచించారు.

వాహనాల తనిఖీ



చిట్యాల: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ శివారులో సెకండ్ ఎస్సై ఎండీ.షాఖాన్ గురువారం వాహనాల తనిఖీ నిర్వహించారు. డ్రైవింగ్ లైసెన్స్ లేని వారికి జరిమానా విధించారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. పోలీస్ సిబ్బంది అస్లాం జానీ, నవీన్‌కుమార్ తదితరులు ఉన్నారు.

విచారణ చేపట్టాలి



భూపాలపల్లి రూరల్: జిల్లాలోని భూపాలపల్లి, మేడిపల్లి, తాడిచెర్ల, కాళేశ్వరం, పెగడపల్లి, మహదేవ్‌పూర్, మహాముత్తారంలో ఉన్న గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో కాంట్రాక్టర్ నాసిరకం పనులు చేపట్టారని ఈ పనులపై విచారణ చేపట్టాలని సేవాలాల్ సేన జిల్లా అధ్యక్షుడు భూక్యా సురేష్ ఆధ్వర్యంలో సేవాలాల్ సేన నాయకులు గురువారం ఏటూరునాగారం ఐటీడీఏ కార్యాలయంలో ఐటీడీఏ పీఓ అంకిత్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశ్రమ పాఠశాలల్లో టాయిలెట్స్ గదులకు డోర్లు లేవని, వంట గదిలో పాత పైపులకు రంగులు వేసి బిల్లులు కాజేశారని ఆరోపించారు. నిధులను దుర్వినియోగం చేసిన అధికారులు, కాంట్రాక్టర్లు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులపై చర్యలు తీసుకోవాలని కోరారు. సేవాలాల్ సేనా జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు వాలునాయక్, జిల్లా కార్యదర్శి రమేష్‌నాయక్ తదితరులు ఉన్నారు.

ఉపాధి కల్పించాలని వినతి



మల్హర్: మండలంలో తాడిచర్ల మానేరులో నడుస్తున్న మూడు ఇసుక క్వారీ పనుల్లో ఉపాధి కల్పించాలని సర్పంచ్ సత్తయ్య ఆధ్వర్యంలో తహసీల్దార్ శ్రీనివాస్‌కు గ్రామస్తులు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నిరుపేద కూలీలుగా ఉన్న తమకు లారీలపైన ఇసుక నేర్పుట, పరాదలు కప్పే జీవనోపాధి కల్పించాలని తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు బండి స్వామి, గ్రామస్తులు ఉన్నారు.

నియామకం

టేకుమట్ల: కాంగ్రెస్ టౌన్ యూత్ అధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన కొలుగూరి అనిల్‌ను నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడితో కలిసి నియామక పత్రాన్ని అందజేశారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన శ్రీకాంత్, పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



ఎస్ఎస్ తాడ్వాయి: సమ్మెలో పాల్గొన్న జీపీ కార్మికులు



ఏటూరునాగారంలో..



మంగపేటలో..

ఎస్ఎస్ తాడ్వాయి: గ్రామ పంచాయతీల్లో పనిచేస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కార్మికులు, సిబ్బంది ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్త సమ్మెలో భాగంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల సిబ్బంది గురువారం సమ్మె చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ స్వీపర్లకు రూ.15 వేలు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్, డ్రైవర్స్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్మికులు నారాయణ, బుజ్జిబాబు, డ్యాగల ఆనంద్, సురేష్ పాల్గొన్నారు.

ములుగు రూరల్: గ్రామ పంచాయతీల్లో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనాలు చెల్లించాలని గ్రామ పంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ రత్నం రాజేందర్, కన్వీనర్ ఓరుగంటి రఘు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని పోస్టాఫీస్ కార్యాలయ సమీపంలో పంచాయతీ కార్మికులు చేపట్టిన నిరవధిక సమ్మెను గురువారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేందర్ మాట్లాడుతూ.. మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేసి సిబ్బందిని రెగ్యులరైజ్ చేయాలన్నారు. కనీస వేతనంగా రూ.19వేలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం మండల కార్యదర్శి ఎండీ అమ్జద్‌పాషా, పంచాయతీ కార్మికులు సుదర్శన్, బుడిమె సదయ్య, జయాకర్, జితేంద్రాచారి, కిరీటి, అశోక్, మాధవస్వామి, మదార్, నరేష్, రామకృష్ణ, రవి, మామిడి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు. అదే విధంగా గోవిందరావుపేట మండల కేంద్రంలో కార్మికులు చేపట్టిన సమ్మెకు కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు పాలడుగుల వెంకటకృష్ణ మద్దతు ప్రకటించి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారాంనాయక్, నాయకులు కణతల నాగేందర్‌రావు, సోమయ్య, ఎంపీటీసీ గోపిదాసు ఏడుకొండలు పాల్గొన్నారు.

వెంకటాపురం(కె): గ్రామ పంచాయతీ కార్మికులకు కనీస వేతనం చెల్లించాలని సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ కార్మికులు చెపట్టిన సమ్మె శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. పంచాయతీ కార్మికులను పర్మనెంట్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్మికులు తాటి శ్రీను, రంజిత్, జనగం శ్రీను, లక్ష్మణరావు, అనూష, మోహన్, రాంప్రసాద్ ఉన్నారు.

వాజేడు: తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ వాజేడు మండల పరిధిలోని గ్రామ పంచాయతీ కార్మికులు గురువారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట సమ్మె చేపట్టారు. కారోబార్‌లను సహాయక కార్యదర్శులుగా ప్రమోషన్ కల్పించాలని, జీతాలను పెంచాలని కోరుతూ డిమాండ్ చేశారు. నాగారం సర్పంచ్ తల్లడి ఆదినారాయణ, కాంగ్రెస్ నాయకుడు పూడి విక్రాంత్, సీపీఎం జిల్లా నాయకుడు లక్ష్మయ్య సంఘీభావం ప్రకటించారు.

ఏటూరునాగారం: గ్రామ పంచాయతీల్లో ఎన్నో సంవత్సరాలుగా ఊడిగం చేస్తున్న గ్రామ పంచాయతీ సిబ్బంది సమస్యలను పరిష్కరించాలని గ్రామ పంచాయతీ సిబ్బంది సంఘం మండల అధ్యక్షుడు ఇర్సవడ్ల రాజు అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో సూపరింటెండెంట్ ఉమారాణికి ఏటూరునాగారం మండలంలోని 12 గ్రామ పంచాయతీల సిబ్బంది అందరు కలిసి రాష్ట్ర కమిటీ నిర్ణయం ప్రకారం తమ సమస్యలు పరిష్కారించాలని సమ్మె నోటీస్ అందజేశారు. అనంతరం ఎంపీడీఓ కార్యాలయం ఎదుట నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకుడు సర్వే వెంకన్న గారు, వెంకటేశ్వర్లు, రమేష్, లక్ష్మినారాయణ, మిన్హాజ్, శంకర్, నాగేశ్వరావు, సమ్మక్క, సుధాకర్ పాల్గొన్నారు.



ములుగు రూరల్: సమ్మెలో కూర్చున్న కార్మికులు, మద్దతు తెలుపుతున్న నాయకులు



కన్నాయిగూడెంలో..



వాజేడులో..



వెంకటాపురం(కె): మాట్లాడుతున్న నర్సింహాచారి

కన్నాయిగూడెం: మండలంలోని వివిధ గ్రామ పంచాయతీల సిబ్బంది తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నేరవెర్చాలని కోరుతూ గురువారం మండలంలోని ఎంపీడీఓ కార్యలయం ఎదుట సమ్మె నిర్వహించారు. కారోబార్లు, సునార్కని సమ్మయ్య, సురేష్, అశ్విని పాల్గొన్నారు.

మంగపేట: మండలంలోని గ్రామ పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను ప్రభుత్వం వెంటనే పర్మనెంటు చేయాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీఓ కార్యాలయం ఎదుట గురువారం సమ్మె చేపట్టారు. కార్మికులు చేపట్టిన సమ్మె దీక్షకు సీపీఎం, సీఐటీయూ మండల నాయకులు ఎర్ర్రి ముత్యాలు, జిల్లా నాయకులు నర్ర శివప్రసాద్ మద్దతు తెలిపారు. జిల్లా జేఏసీ సభ్యులు చీకుర్తి కొమిరెల్లి, మండల అధ్యక్షుడు ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మయ్య, కారోబార్ మహేష్, వెంకటేశ్వర్లు,రామదాసు, శ్రీను, రవిరాజు, నిఖిత పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్‌కు నివాళి



పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

ఎస్ఎస్ తాడ్వాయి: మండలంలోని కాటాపూర్ ఎస్సీ కాలనీలో బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతిని గురువారం నిర్వహించారు. బాబు జగ్జీవన్‌రామ్ గ్రామ కమిటీ అధ్యక్షుడు పుల్లూరి నరసింహ, కమిటీ సభ్యులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నరిసింహ మాట్లాడుతూ.. అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయుడు జగ్జీవన్ రామ్ అని అన్నారు. అంబేద్కర్ సాధించిన రిజర్వేషన్లను అమలు పర్చిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రావణ్, మబ్బు సురేష్, రాజు, రామస్వామి, చిరంజీవి, నిస్సి పాల్, దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

చెక్కుల పంపిణీ



చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే వెంకటరమణారెడ్డి

చిట్యాల: ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలకు మంజూరైన పార్టీ ప్రమాద బీమా చెక్కులను లబ్ధిదారులకు వారి ఇంటికి వెళ్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి గురువారం అందజేశారు. మండలంలోని రాంచంద్రాపూర్ గ్రామానికి చెందిన గాజే, మండల కేంద్రానికి చెందిన రమేష్ కుటుంబాలకు ఒక్కొక్కరి రూ.2 లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

పోడు పట్టాలిచ్చిన ఘనత కేసీఆర్‌దే



పోడు పట్టాలు అందజేస్తున్న ఎంపీపీ రజిత

వెంకటాపురం(ఎం): పోడు భూములకు పట్టాలు ఇచ్చిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో ఎంపీడీఓ కార్యాలయంలో పోడు రైతులకు ఎంపీపీ పట్టాలు అందజేసి మాట్లాడారు. పోడు రైతులకు ఇచ్చిన హామీని సీఎం నిలబెట్టుకున్నారన్నారు. గిరిజన రైతులకు హక్కు పత్రాలను కల్పించి వారు కూడా వ్యవసాయ రంగంలో అగ్రగామిగా నిలవాలని గొప్ప సదుద్దేశంతో పట్టాలు ఇచ్చారన్నారు. అనంతరం లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి చెక్కులను ఎంపీపీ అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మంజుల, ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీటీసీ గోపు స్వప్న వాసుదేవరెడ్డి, కందారపు మధుకర్, సర్పంచ్‌లు మోహన్ రావు, అజ్మీరా స్వప్న, కొయ్యల జయలక్ష్మి భద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

అంబేడ్కర్ భవన నిర్మాణ స్థలాన్ని రక్షించాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ములుగు రూరల్: అంబేడ్కర్ భవన నిర్మాణ స్థలాన్ని రక్షించాలని కోరుతూ గోవిందరావుపేట మండల తహసీల్దార్‌కు అంబేడ్కర్ భవన నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో చైర్మన్ నెమలి నర్సయ్య వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా నెమలి నర్సయ్య మాట్లాడుతూ.. మండల పరిధిలోని కోడగడ్డ గ్రామంలో గతంలోనే అప్పటి కలెక్టర్ అంబేడ్కర్ భవన్, ఎస్సీ కమ్యూనిటీహాల్‌కు స్థలానకిన కేటాయించినట్లు తెలిపారు. ఇప్పుడున్న ప్రభుత్వాలు ఆ స్థలాన్ని అభివృద్ధి పేరుతో అక్రమించడం బాధకరమన్నారు. వెంటనే ప్రభుత్వం అంబేడ్కర్ విగ్రహం, భవణం నిర్మాణం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మహాజన సోషలిస్టు పార్టీ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు, కల్లెపల్లి రమేష్, పాల్వాయి పరపూరాం, సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

తడి, పొడి పద్ధతిలో వరిసాగు చేపట్టాలి



అవగాహన కల్పిస్తున్న సాంబశివరెడ్డి

వెంకటాపురం(ఎం): తడి, పొడి పద్ధతిలో వరిసాగు చేపట్టాలని సీసీఎక్స్ ములుగు జిల్లా మేనేజర్ నాసిరెడ్డి సాంబశివరెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని రైతులకు సీసీ ఎక్స్ ఫీల్డ్ విజిట్, అవగాహన కార్యక్రమాన్ని చేపట్టారు. అనంతరం సాంబశివరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ ఏడబ్ల్యూడీ పథకంలో భాగస్వాములు కావాలని, ఎవరు ఎలాంటి అపోహలు పడవద్దు అన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, నరేష్, 20 మంది రైతులతో పాటు తదితరులు పాల్గొన్నారు.

మహాసభ కరపత్రాల ఆవిష్కరణ



కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

చిట్యాల: వరంగల్‌లో నేడు (శుక్రవారం) నిర్వహించే ఎమ్మార్పీఎస్ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బట్టు విజయ్ మాదిగ కోరారు. గురువారం మండల కేంద్రంలో ఎంఎస్‌పీ మండల కన్వీనర్ నేరెళ్ల ఒదేలు అధ్యక్షతన ఛలో వరంగల్ కరపత్రాలను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎమ్మార్పీఎస్ ఆవిర్భావించిన 29 సంవత్సరాల కాలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల పక్షాన ఎన్నో పోరాటాలు చేసి ప్రజలకు అనేక ఫలాలను అందించిందన్నారు. ఈ నెల 8న ప్రధాని వరంగల్‌కు వస్తున్న సందర్భంగా ఈ వర్షాకాల సమావేశాలలో వర్గీకరణ బిల్లుకు అమోదం తెలిపేలా హామీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. శుక్రవారం వరంగల్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభకు మేధవులు, యువకులు, విద్యార్థులు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. నాయకులు బొడ్డు ప్రభాకర్, పర్లపెల్లి భద్రయ్య, సారయ్య పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తత అవసరం



వాజేడు: వైద్య పరీక్షలు చేస్తున్న సిబ్బంది



కన్నాయిగూడెం: తుపాకులగూడెం గిరిజన ఆశ్రమ పాఠశాలలో..

వాజేడు: వర్షాకాలం సమయంలో వచ్చే వ్యాధులపై ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వాజేడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మాతా శిశు సంరక్షణ వైద్యాధికారి క్రాంతి అన్నారు. మండల పరిధిలోని ఏడ్జర్లపల్లి, బొమ్మనపల్లి గ్రామాల్లో సర్పంచ్ మల్లీశ్వరి, ఎంపీటీసీ కౌసల్యల సమక్షంలో వైద్య పరీక్షలు నిర్వహించారు. పలువురి నుంచి రక్త నమూనాలను సేకరించారు. ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచు కోవాలని సూచించారు. గర్భిణులకు, మధుమేహం వ్యాధిగ్రస్తులకు, బాలింతలకు, క్షయ వ్యాధి గ్రస్తులకు, బీపీ ఉన్న వారికి పరీక్షలు చేసి మందులను అందించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది కోటిరెడ్డి, కన్యాకుమారి ఉన్నారు.

సికిల్‌సెల్ వ్యాధిపై నిర్లక్ష్యం చేయొద్దు

కన్నాయిగూడెం: సికిల్ సెల్ వ్యాధిపై నిర్లక్ష్యం చేయొద్దని స్థానిక వైద్యులు అభినవ్ అన్నారు. మండలంలోని తుపాకులగూడెంలోని పాఠశాల్లో సికిల్ సెల్ వ్యాధి పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా అభినవ్ మాట్లాడుతూ.. విద్యార్థులు రక్త హీనతకు లోను కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం కవిత,హెల్త్ అసిస్టెంట్ లక్ష్మన్, ఓంప్రకాశ్, డ్రగ్ సిబ్బంది గంగధర్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు స్వామి తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు తీర్పు హర్షణీయం



స్వీట్లు తినిపించుకుంటున్న నాయకులు

వాజేడు: మంగపేట మండలంలోని 23 గ్రామాలను 5వ షెడ్యూల్డ్‌లో కలపడంపై హైకోర్టు తీర్పు హర్షణీయమని ఏఎస్ఎస్ మండల అధ్యక్షుడు మొడెం నాగరాజు అన్నారు. మండల పరిధిలోని ఇప్పగూడెం గ్రామంలో ముఖ్య కార్యకర్తలతో సమావేశాన్ని గురువారం ఏర్పాటు చేసి మాట్లాడారు. ఈ తీర్పు మూలంగా అనగారిన ఆదివాసీల అస్తిత్వాన్ని నిల బెట్టు నట్లు అయిందన్నారు. మంగపేట మండలమ్లో ఏడూ దశాబ్దాలుగా రాజకీయంగా, సామాజికంగా ఆర్థికంగా వెనుకబాటుకు గురైనట్లు అభివర్ణించారు. మంగపేట మండలంలో అన్యాక్రాంతానికి గురైన ప్రభుత్వ భూములను వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం ఒకరికి ఒకరు స్వీట్లు పంప్పి పెట్టు కున్నారు. ఈ సమావేశంలో సమ్మయ్య,, నిఖిల్, అఖిల్, స్వామి, అనిల్ ఉన్నారు.

గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలి



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

ఏటూరునాగారం: జిల్లాలోని గిరిజనేతరులకు పోడు పట్టాలివ్వాలని ఎస్సీ, బీసీ, మైనార్టీ సంఘాల నాయకులు రఘు, గంపల శివ, వంగపండ్ల రవి డిమాండ్ చేశారు. గురువారం మండల కేంద్రంలోని బీఆర్ ఫంక్షన్‌హాల్‌లో గిరిజనేతరుల సంఘాల నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ.. రాష్ట్రంలో పోడు పట్టాల కోసం అప్లికేషన్ పెట్టిన అర్జీదారులకు ప్రభుత్వం మొండిచేయి చూపించిందన్నారు. తాము 40 నుంచి 60 ఏళ్లగా ఇక్కడే పోడు వ్యవసాయం చేసుకుంటూ బతుకుతున్నారు. 2005 పూర్వం నుంచి ఉన్న ఎస్సీ, బీసీ, ఓసీ, మైనార్టీల వర్గాలకు ఎందుకు పట్టాలు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో నాయకులు చిలకల సాంబయ్య, సోదరి పోషయ్య, డొంగిరి రాంనర్సయ్య, ఎలకపల్లి శ్రీను, గడ్డం భిక్షపతి, పాలకుర్తి దేవేందర్, చిక్క అశోక్, అతూకూరి వెంకటయ్య, ఎండీ లాల్ మహమ్మద్, అతూకూరి నగేష్, లెంకలపెల్లి శ్రీను పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలు

వెంకటాపురం(కె): రోడ్డు ప్రమాదంలో ముగ్గురికి గాయాలైన సంఘటన మండల పరిధిలోని శాంతినగర్ గ్రామం వద్ద గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. వాజేడు మండలం నుంచి వెంకటాపురం మండల కేంద్రానికి వస్తున్న ఆటోలో ఇద్దరు వ్యక్తులు ప్రయాణిస్తున్నారు. ప్రయాణికులను వెంకటాపురం మండలం శాంతినగర్ గ్రామం వద్ద దింపేందుకు డ్రైవర్ రోడ్డు పక్కకు ఆపి దింపుతున్న క్రమంలో వెనక నుంచి వస్తున్న లారీ ఢీ కొట్టడంతో ఆటో పల్టీ కొట్టి రోడ్డు పక్కకు పడిపోయింది. ఈ ఘటనలో ఆటో డ్రైవర్ నారాయణ మూర్తికి, శాంతినగర్ గ్రామానికి చెందిన రమణకు, అరుగుంట పల్లి గ్రామానికి చెందిన నరేష్ అనే వ్యక్తులకు గాయాలయ్యాయి. గమనించిన గ్రామస్తులు చికిత్స నిమిత్తం వెంకటాపురం వైద్యశాలకు తరలించారు.

విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి



మృతి చెందిన పాడిగేదె

ఏటూరునాగారం: విద్యుదాఘాతంతో పాడిగేదె మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో గురువారం చోటు చేసుకుంది. స్థానికులు, బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం .. మండల కేంద్రానికి చెందిన అంతటి దేవేందర్ అనే రైతుకు చెందిన పాడిగేదె మేత కోసం బూటారం దగ్గర అటవీ ప్రాంతం పొలాల్లోకి వెళ్లింది. ఈ క్రమంలో 33 కేవీ విద్యుత్ స్తంభానికి సపోర్ట్‌గా ఏర్పాటు చేసిన వైర్ గేదెకు తగలడంతో షాక్‌గురై మృతి చెందింది. గేదె విలువ రూ. 60వేలు ఉంటుందని ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.